నా జాతీయ గీతం.... అంటే తనీసం ముప్పైకోట్ల మంది రోజూ ఎలుగెత్తి పాడే పాట....

అలో లక్ష్మణా....

అన్నమో రామచంద్రా !

మాదాకవళం తల్లీ

భవతీ భిక్షాందేహి.... ఏం ? తప్పా ?

సరే అయితే జనగణమన.... లలలా.... లల ... లలలా.... భారత భాగ్యవిధాతా....

అన్నట్టు మాకోటుంది.... అదే.... మాకూ.... ఓటు ఉంది !

అజ్ఞానం ప్లస్ మూర్ఖత్వం ఇంటూ పార్లమెంటు.... ఈజ్ ఈక్వల్ టు ఇండియా !

మేం తల్లి తండ్రీ బతికుండగా తిండెట్టం....

చచ్చాక కాకులకికూడా పిండాకూడు పెడతాం....



## జీవితం : అవశేషాలు

పేరు : తనికెళ్ళ 'దశ' భరణి (ఇంకా దశ పట్టలేదు గనక ఎడిటిట్) వయస్సు : మరీ కుర్రాణ్ణండీ జస్ట్ 26. వ్యవహారం : కవితలు రాయడం. నాటకాలేయడం .... చిరుద్యోగం. అభిమానం : బాపూ. చలం. శ్రీశ్రీ. నగ్నముని.

కోరిక : ఎప్పటికయినా "జ్ఞాన పీఠం" తిరస్కరించాలని.

—తనికెళ్ళ భరణి

గోమాతకి గడ్డెయ్యం.... చంపం.... చంపం.... గడ్డెయ్యం.... మేం యెన్ని పాపాలు చేసినా .... పాపం! గంగుంది.... కడిగి పారేస్తుంది....

మా జనాభాకన్నా.... దేవుళ్ళెక్కువ.... ముందు వాళ్ళకి కుటుంబ నియంత్రణ ఏర్పాటు చేస్తే బావుణ్ణు.

నా దేశంలో స్త్రీ శక్తి స్వరూపిణి

(మా చెల్లిని రేప్ చేశారు....)

రేపు రేపోయన్న రేపో నాసామి....

ఏడునించీ ఎనభై దాకా.... మీ ఓపిక.

ఏ రోజున ఒక స్త్రీ ఒంటరిగా.... పొలిమేర.... నిజంగా....స్వాతంత్ర్యం వచ్చినట్టు.... గాంధీ.... వెర్రి గాంధీ....

చదువుకోవాలంటే.... డబ్బుండాలి.

డబ్బుంటే........చదువుకోం? బలే.... బలే.

చచ్చీచెడీ చదివినా.

చదువూ యింటూ నిరుద్యోగం ఈజీక్వల్ టూ.... ఆత్మహత్యా !

బాబాలు ....యోగులు.... భక్తురాళ్ళు.... కృష్ణార్పణం !

ఉద్యోగం కావాలా ?.... ఏ క్లాస్ సర్టిఫికెటుంద్ ?

ఆక్వార్డ్ క్లాసా !

మంత్రి పదవే బెస్టు.... బొటనవేలుంటే చాలు.

నీదే కులం ?.... ఏ మతం ?

నరకండి !.... చంపండి !....

మత సామరస్యం ....

మీ సీట్లు మీరు కాపాడుకోండిరోయ్ !. మా గొడవలు మీకెందుకు.... అబ్బే మేం మిమ్మల్ని తిట్టం... అమ్మో తిడితే ఇంకేవన్నా వుందీ !

వేళ్ళు నరుకుదురు....

కళ్ళు పీకుదురు....

పీక నొక్కుదురు....

అందుకే కదూ చాలా పత్రికలు పాపం చిడతలు కొనుక్కుంటున్నాయ్....

(భజన చెయ్యడానికి)

లేకపోతే బంద్.... పత్రికా బంద్.... గిత్రికా బంద్.... విలేకరీ.... విలేకరి పెళ్ళాం.... ఖతమ్ (ఇది ఎడిట్ చెయ్యాలేమో?)

ఏమైనా నా దేశం కర్మభూమి....

ఎవడు జేసిన ఖర్మ వాడనుభవించకా, తప్పదన్నా....

అందుకే నేను చూస్తున్నాను....

వచ్చే నా తరాన్ని చేతులెత్తి ప్రార్థిస్తూ.

బాబూ! వీలైనంత దోచుకోండి....

వీలైనంత మందిని రేప్....

వీలైనన్ని వీపులు సాఫ్....

శ్రీలుపొంగిన జీవగడ్డయి....భక్తి పాడర తమ్ముడా.

ఇప్పుడు ఎలా ఛావడం ?

విషంకూడా కల్తీదేనే?

రైలు సమయానికి రాదు.

ఉరి పోసుకుంటే?.... కత్తితో అయితే.. ఆ కాస్సేపూ అయినా

సుఖపడకండానా ....వెధవది.

చస్తున్నప్పుడు ప్రశాంతముగా చావవలె.

లాభం లేదు....మనం ఛావలేం ?

అయితే బతికేస్తే పోలా ?

అవును ఇంతకీ ఇప్పుడు నేను బతికున్నానని అనే చవట ఎవడూ....??

పిచ్చివెధవని ఇంకా బతికున్నానన్న భ్రమలో ఏదో రాసిపారేశాను....

క్షమించకండి !

ఇట్లు

బతికేస్తున్న శవం !

